# జల వనరుల ఆక్రమణలపై.. చర్యలు

: ఆక్రమణలు గుర్తించిన వెంటనే తొలగించాలన్న జాయింట్ కలెక్టర్



**కర్నూలు, నవంబర్ 14, ప్రభాతవార్త :**
జిల్లా పరిధిలోని వాటర్ బాడీస్, చెరువులు, నీటి వనరులపై ఏవిధమైన ఆక్రమణలు ఉండకూడదని జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వాచ్‌డాగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వాటర్ బాడీస్‌లో ఆక్రమణలు ఎక్కడైనా జరిగినట్లయితే వెంటనే గుర్తించి తొలగించే చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలకు సూచించారు. ఈ ప్రక్రియలో ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ఆక్రమణలు కొనసాగకుండా నిరంతర పర్యవేక్షణ అవసరమని సూచించారు. సమావేశంలో డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, డిపిఓ భాస్కర్, కర్నూలు అర్బన్ తహసిల్దార్ రవి, కర్నూలు రూరల్ తహసిల్దార్ రమేష్, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రబీ..రెడీ..!

- జిల్లాలో అప్పడే రబీకి.. సిద్ధమవుతున్న రైతాంగం..
- ఇప్పటికే 500 ఎకరాల్లో మొదలైన సాగు..
- చెరువులు.. జలాశయాల్లో కావాల్సినంత సాగునీరు..

ఖరీఫ్ సీజన్ ముగిసినట్లే.. నాలుగైదు ప్రాంతాల్లో మినహా మిగిలిన అన్ని చోట్ల ఖరీఫ్ ఆశాజనకంగానే ఉన్నట్లు తెలుస్తోంది.. ఇప్పటికేపలు ప్రాంతాల్లో వరి పంట కోతలు ముమ్మరం అవుతున్నాయి..కాగా ప్రస్తుతం రబీపై రైతులు దృష్టి సారించారు.. ఖరీఫ్ వరికోతలుముగిసిన ప్రాంతాల్లో అపరాలు, మిరప వంటి పంటలు సాగు చేస్తున్నారు..ఇక రబీలో ఎక్కువగా జిల్లాకు తూర్పు ప్రాంతం, పశ్చిమలోమొక్కజొన్న, మిరప, తదితర పంటలు సాగు చేస్తారు..



**కోసిగి, నవంబరు 14, ప్రభాతవార్త :** ఈ సీజన్‌లో వరి, మొక్కజొన్న, శనగ, మినుము, పెసర, వేరుశనగ, కొర్రలు సామలు, వేసేందుకు పంటలకు విత్తనాలు సిద్ధం చేసుకున్నారు.. వరి వేసేవారి కోసం ఎంటీయూ 1121 రకం విత్తనాలు, 5 వేల క్వింటాళ్ల, ఎన్ఎల్ఆర్-34449 రకం 2200 క్వింటాళ్ల, మినుము 334 క్వింటాళ్ల, పెసలు 200 క్వింటాళ్ల ప్రకారం కేటాయించారు.

**అప్పుడే 500 హెక్టార్లులో మొదలైన సాగు:** రబీ సాధారణ విస్తీర్ణం 80 వేల హెక్టార్లు కాగా ఇప్పటి వరకు 500 హెక్టార్లలో వివిధ రకాల పంటలు సాగు అయినట్లు సమాచారం.. రబీ సీజన్ ముగిసేందుకు ఇంకా డిసెంబరు, జనవరి నెలల సమయం పడుతుంది.. ఈ లోగా పూర్తి స్థాయిలో పంటలు సాగుఅయ్యే అవకాశం ఉంటుంది..ఇందుకు సంబందించి వ్యవసాయాధికారులు రబీ సీజన్ పంటలకు విత్తనాలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.ముఖ్యంగా జిల్లా వ్యవసాయాధికారి నేతృత్వంలో రబీ సీజన్‌ను సంబందించి రైతాంగం వినియోగించేందుకు విత్తనాలు సరఫరా చేసేందుకు సిద్ధమయినట్లు తెలుస్తోంది..

# కోటి దివ్యకాంతులతో.. శ్రీశైలం..!



**శ్రీశైలం ప్రాజెక్టు నవంబర్ 14,ప్రభాతవార్త**
అష్టాదశ శక్తిపీఠం ,ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహా పుణ్యక్షేత్రం కోటి దీప కాంతులతో ప్రజ్వరిల్లింది. ఆధ్యాత్మిక దీప కాంతులతో భక్తి తన్మయత్వము వెల్లు విరిసింది. ఆ పరమ శివుడే దివి నుంచి భువికి దిగి వచ్చి దేవి దేవతలతో నడియాడినట్లు శ్రీశైల పర్వతం మురిసింది. కార్తీకమాసోత్సవాల సందర్భంగా నాలగవ శుక్రవారం నాడు దేవస్థానం కోటిదీపోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ముందుగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై శ్రీశైల దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు, శ్రీశైల దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు, బోర్డు సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆలయ ముందుభాగంలో గల గంగాధర మండపం వద్ద సాయంత్రం గం.6.00ల నుంచి ఈ కోటి దీపోత్సవం జరిపారు. ఇందుకోసం ప్రత్యేక వేదిక కూడా సిద్ధం చేశారు. కాగాఈ దీపోత్సవానికి కావలసిన పూజాద్రవ్యాలనన్నింటినీ దేవస్థానమే సమకూర్చింది. ముందుగా సాయంత్రం గం.5.00 లకు ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త డా.దీవి హయాగ్రీవాచార్యుల వారిచే కోటిదీపోత్సవ విశేషాలు వివరించారు. అనంతరం ప్రఖ్యాత నాట్యకళాకారిణి లిక్షితాశ్రీ మరియు వారి బృందంచే సంప్రదాయ నృత్యం నిర్వహించ బడింది. తరువాత కోటిదీపోత్సవ ప్రత్యేక వేదికపై గం.6.30ల నుంచి శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు విశేషపూజలు, కోటిదీపోత్సవం జరిపారు. ఈ కోటి దీపోత్సవంలో భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి భావంతో పరవశించారు. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్లకు దశ హారతులుగా ఓంకారహారతి, నాగహారతి, త్రిశూలహారతి, నందిహారతి, సింహహారతి, సూర్యహారతి, చంద్రహారతి, కుంభహారతి, నక్షత్రహారతి, కర్పూరహారతి సమర్పించ బడ్డాయి. దశవిధ హారతుల తరువాత పద్మశ్రీ పురస్కార గ్రహీత - మహాకవి - బృహత్ ద్విసహస్రావధాని బ్రహ్మశ్రీ డా. మాడుగుల నాగఫణిశర్మవారిచే "శ్రీశైలక్షేత్రం - కోటిదీపోత్సవం" అనే అంశంపై దివ్య ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. చివరగా మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, ఆశీర్వచనంతో కోటిదీపోత్సవ కార్యక్రమం ముగించబడింది. కాగా వైదిక సంప్రదాయంలో దీపానికి ఎంతో ప్రాధాన్యం కల్పించబడింది. దీపజ్యోతిని యజ్ఞాగ్నికి సంకేతంగా చెబుతారు.ముఖ్యంగా జ్ఞానం, వెలుగు, ఉత్సాహం, ఆనందం, శాంతి మొదలైనవాటికి దీపాన్ని ప్రతీకగా భావిస్తారు. దీపారాధన వలన ఈ దివ్యగుణాలను పొందవచ్చునని కూడా చెప్పబడుతోంది. పరమేశ్వరునికి దీపజ్యోతిని సమర్పించడం వలన సకలశుభాలు కలుగుతాయని చెప్పబడుతోంది. ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు, వేద పండితులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## గ్రంథాలయాల మనుగడ..
# ప్రశ్నార్థకం..!?

- మౌళిక సదుపాయాలు కొరత.. పుస్తకాల కొరత..
- ప్రారంభమైన గ్రంథాలయాల వారోత్సవాలు..



"మానవుడి విజ్ఞానానికి గ్రంథాలయాలు దేవాలయాల వంటివి...'పుస్తకానికి మించిన నేస్తం లేదు'..."పాత చొక్కా అయినా తొడుక్కో ఒక మంచి పుస్తకాన్ని కొను"కోవాలనే మహానుభావుల సూక్తి ఇప్పటికి నెరవేరడం లేదు. ఒకప్పుడు అరచేతిలో పుస్తక ప్రపంచంగా ఉన్న గ్రంథాలయాలు నిర్వీర్యమవుతున్నాయి. నేటి ఆధునిక యుగంలో ఇంటర్నెట్(అంతర్జాలం) కారణంగా చాలామంది పుస్తక పఠనానికి దూరమవుతున్నారని చెప్పవచ్చు. గ్రంధాలయాలను పాలకులు పట్టించుకోకపోవడం వల్ల అందుబాటులో ఉన్న గ్రంధాలయాల నిర్వహణ కూడా ఇబ్బందిగా మారినట్లు తెలుస్తోంది. ఉన్న తక్కువ పాటి గ్రంధాలయాల్లో ఉద్యోగులు అధిక పని ఒత్తడితో అనేక ఇబ్బందులకు గురవుతూనే ఉన్నారు"..

• వివరాలు 2లో

**కోసిగి, నవంబరు 14, ప్రభాతవార్త :**
ఒకప్పుడు విజ్ఞానానికి దీపాలుగా, జ్ఞానాన్ని పంచే కేంద్రాలుగా పేరు గాంచిన ప్రభుత్వ గ్రంథాలయాలు నేడు నిధులు కొరతతో అల్లాడి పోతున్నాయి.. రాష్ట్ర వ్యాప్తంగా 1500లకు పైగా ఉన్న ఈ ప్రజా గ్రంథాలయాల్లో చాలా వాటిల్లో కనీసం వార్తా పత్రికలు వేయించుడానికి కూడా ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో వాటి మనుగడే ప్రశ్నార్థకంగా మారింది.. గ్రంథాలయాలు మౌళిక సదుపాయాలు లేక, పుస్తకాల కొరతతో రోజు రోజుకీ వెలవెలబోతున్నాయి.. విజ్ఞాన భాండాగారాలైన గ్రంథాలయాలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని పాఠకులు, ఉద్యోగులు ఆరోపిస్తున్నారు.. కొత్త గ్రంథాలయ భవనాల నిర్మాణం గానీ, ఉన్న వాటికిమరమ్మత్తులు గానీ గత ప్రభుత్వం చేయడం చేయలేక పోయింది.. ముఖ్యంగా సిబ్బంది జీతాలు, అభివృద్ధి పనులకు అవసరమైననిధులను స్థానిక సంస్థల పన్ను ఆదాయంతోనే చూసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం వల్ల గ్రంథాలయాల ఆర్థిక పరిస్థితి మరింత దిగజారింది..

**గ్రంధాలయంలో సభ్యత్వం:** జిల్లాలోని గ్రంధాలయాల్లో దాదాపు 60 వేల మంది సభ్యులుండగా, 13లక్షల 60వేలు పుస్తకాలు అందుబాటులో ఉన్నట్లు సమాచారం. ఇక కర్నూలు కేంద్రంలోని జిల్లా గ్రంధాలయంలో 20 వేలు మంది సభ్యులున్నట్లు తెలుస్తోంది. ఇందులో లక్షదాకా పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని సంబందితశాఖ అధికారులు తెలుపుతున్నారు. శాఖ గ్రంధాలయాల్లో 55వేలు మంది సభ్యులుండగా, 3లక్షల 80వేలు పుస్తకాలు....

# హై రిస్క్ గర్భిణీలను.. గుర్తించాలి



: జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

**కర్నూలు,హాస్పిటల్ నవంబర్ 14ప్రభాతవార్త:** జిల్లాలో హై రిస్క్ గర్భిణులను గుర్తించడంలో పిహెచ్సీ, యుపిహెచ్సీ లు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి హెచ్చరించారు. ఆరోగ్య శాఖ పనితీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. లక్ష్మణ్‌పేట, ఎమ్మిగనూరు, హనుమాన్‌నగర్, ఇందిరా నగర్ యుపిహెచ్సీలు హై రిస్క్ గర్భిణుల గుర్తింపులో మంచి పురోగతి చూపగా, మిగిలిన కేంద్రాలు వెనుకబడి ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. హై రిస్క్ గర్భిణుల గుర్తింపు లోపిస్తే ప్రసూతి - శిశు మరణాలకు దారి తీసే ప్రమాదం ఉందని ఆమె తెలిపారు. గర్భిణుల రిజిస్ట్రేషన్లో కోసిగి, పెద్ద తుంబళం, నందవరం పిహెచ్సీల పనితీరును ప్రశంసించిన కలెక్టర్, మొదటి ట్రైమెస్టర్లో రిజిస్ట్రేషన్ తక్కువగా ఉన్న కేంద్రాలు పురోగతి సాధించాలని ఆదేశించారు. ఏఎన్సీ సేవలు 100 అమలు కావాలని, గర్భిణుల పరీక్షలు, టీకాలు, హీమోగ్లోబిన్, బీపీ, పోషకాహార సేవలు సమయానికి అందించాల్సిందిగా సూచించారు. టీనేజ్ ప్రెగ్నెన్సీలు లేకుండా చర్యలు తీసుకోవాలని, పాఠశాలల్లో బాల్య వివాహాల హానిపై అవగాహన కల్పించాలని ఆమె డీఈఓను ఆదేశించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల శాతం పెరగాలని, కొన్ని పిహెచ్సీల్లో నెలకు 2-3 ప్రసవాలు మాత్రమే జరగడం ఆందోళనకరమని కలెక్టర్ పేర్కొన్నారు. మలేరియా, డెంగ్యూ, డయేరియా కేసులు దాచకుండా వెంటనే సమాచారం ఇవ్వాలని, సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న టిబి రోగులకు 21 లక్షల విలువైన పోషకాహార కిట్ల పంపిణీ త్వరలో చేస్తామని, హెచ్ఐవి పాజిటివ్ రోగులకు ఎక్కడైనా నిర్లక్ష్యం జరిగితే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. సమీక్షలో డిఎంహెచ్ఓ డా. భాస్కర్ రాజు, డిసిహెచ్ఎస్ జఫ్రుల్లా, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, కేఎంసీ ప్రిన్సిపల్ డా. చిట్టి నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# క్రెడిట్ కార్డ్ మోసాలపై.. అప్రమత్తం

**లోన్స్, క్రెడిట్ కార్డులకు కేవలం అధికారిక బ్యాంకు వెబ్‌సైట్లను మాత్రమే ఉపయోగించాలి: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



**కర్నూలు, నవంబర్ 14, ప్రభాతవార్త :**
రుణాలు మరియు క్రెడిట్ కార్డ్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ చెప్పారు. తక్కువ వడ్డీపై లోన్స్, క్రెడిట్ కార్డులు ఇస్తామని చెప్పి మోసగాళ్లు ప్రజలను మోసగిస్తున్న విషయాలు ఇటీవల ఎక్కువయ్యాయని ఆయన తెలిపారు. ఆన్లైన్ లింకులు, ఫోన్ కాల్స్, మెసేజ్‌ల ద్వారా వ్యక్తిగత సమాచారాన్ని అడిగి మోసపూరిత ప్రయత్నాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ముందుగా జీఎస్టీ, ప్రాసెసింగ్ ఫీజు, సర్వీస్ ఛార్జీల పేరుతో డబ్బు చెల్లించమని ఒత్తిడి చేస్తారని, డబ్బులు చెల్లించిన తర్వాత లోన్ లేదా క్రెడిట్ కార్డు ఇవ్వకుండా మోసాలు చేస్తున్నట్లు ఎస్పీ వివరించారు. అపరిచితుల నుంచి వచ్చే లోన్స్, క్రెడిట్ కార్డ్స్ ఆఫర్లను నమ్మవద్దు. బ్యాంకుల అధికారిక వెబ్‌సైట్ లేదా అప్లికేషన్ ద్వారానే లోన్స్, క్రెడిట్ కార్డులకు అప్లై చేయాలి. అపరిచిత లింకులు క్లిక్ చేయకూడదు, ఏపీకే ఫైళ్లను ఇన్‌స్టాల్ చేయకూడదు. ఏదైనా సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలి.

# సతీష్‌కుమార్‌ది.. హత్య..ఆత్మహత్యా..?

ఆంధ్రప్రదేశ్‌లో సంచలనంగా మారిన.. టీటీడీ పరకామణి చోరీ కేసులో కీలకంగా ఉన్న టీటీడీ మాజీ ఏవీఎస్వో, జీఆర్‌పీ ఇన్‌స్పెక్టర్ సతీష్‌కుమార్ అనుమానాస్పద మరణం కలకలం రేపుతోంది..!



ఫైల్ ఫోటో

**కర్నూలు నవంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి :**
అనంతపురం జిల్లా తాడిపత్రి సమీపంలోని కోమలి దగ్గర రైల్వేట్రాక్‌పై మృతదేహం కనిపించింది. వెంటనే రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వగా.. వారు మృతదేహాన్ని పోస్ట్‌మార్టమ్ కోసం ఆస్పత్రికి తరలించారు. సతీష్‌కుమార్‌ది ఆత్మహత్యా? హత్యా? అనేది క్లారిటీ రావాల్సి ఉంది. సీఐడీ అధికారులు పరకామణి చోరీ కేసులో ఈ నెల 6న సతీష్‌కుమార్‌ను ప్రశ్నించారు. మరోసారి విచారణకు రావాలని సతీష్‌కుమార్‌కు సీఐడీ నోటీసులు జారీ చేసింది. ఆయన ప్రస్తుతం గుంతకల్లు రైల్వేలో జీఆర్‌పీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. పత్తికొండ నివాసి అయిన సతీష్ కుమార్ పత్తికొండ లోనే ఇంటర్ వరకు విద్యాభ్యసం చేసారు. అయన తోటి చదివిన వ్యక్తులు తెలిపిన వివరాల మేరకు చదువుకునే రోజుల్లోనే నీతి నిజాయితీగా బతకాలని, కొన్ని విషయాలలో నిజాలను నిగ్గు తేల్చేవాడని తోటి వ్యక్తులు తెలిపారు. వారు ఆయన మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. 2023 ఏప్రిల్‌లో సీనియర్ అసిస్టెంట్ రవికుమార్‌పై.. అప్పటి టీటీడీ ఏ వి ఎస్ ఓ సతీష్‌కుమార్ ఫిర్యాదు చేశారు. టీటీడీ పరకామణిలో రవికుమార్ చోరీ చేస్తుండగా పట్టుకున్నారు. హుండీ సొమ్ము లెక్కింపు సమయంలో రవికుమార్ చోరీ చేసినట్లు సతీష్‌కుమార్ ఫిర్యాదు. పరకామణిలో చోరీ కేసును లోక్ అదాలత్‌లో రాజీచేసుకోవడాన్ని జర్నలిస్ట్ ఎం శ్రీనివాసులు ఏపీ హైకోర్టులో సవాల్ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో హైకోర్టు దర్యాప్తు చేయాలని సీఐడీకి ఆదేశించింది.. ప్రస్తుతం ఆ విచారణ జరుగుతోంది. సతీష్‌కుమార్ ఒకసారి విచారణకు హాజరయ్యారు.. మరోసారి హాజరు కావాల్సి ఉంది. ఇంతలోనే సతీష్‌కుమార్ ఇలా అనుమానాస్పద స్థితిలో చనిపోవడం కలకలం రేపింది.ఏపీ హైకోర్టులో దాఖలైన పిటిషన్‌లో సతీష్‌కుమార్ ప్రతివాదిగా ఉన్నారు.. ఆయన గత నెలలో హైకోర్టులో ఓ అఫిడవిట్ వేశారు. ఖిటీటీడీ సీనియర్ అసిస్టెంట్ రవికుమార్ పరకామణిలో రూ.72వేల విలువ చేసే అమెరికన్ డాలర్లు చోరీ చేస్తూ దొరికిపోయారు.. సీసీ కెమెరాల్లో కూడా ఉంది. వెంటనే దొంగతనం చేసిన డాలర్లను సీజ్ చేసి పోలీసులకు అప్పగించాను. రవికుమార్ కేసు రాజీ చేసుకోవాలి అనుకున్నారు.. నేను ఫిర్యాదుదారుడిగా రాజీ చేసుకోవడానికి ఒప్పుకున్నాను. ఈ విషయంలో ఎలాంటి దురద్దేశం లేదు. టీటీడీ ఉన్నతాధికారుల సూచన, టీటీడీ ప్రయోజనాలు కాపాడటానికి కేసు రాజీకి నిర్ణయం తీసుకున్నాము. రవికుమార్, నేను లోక్ అదాలత్‌ను ఆశ్రయించి రాజీ చేసుకున్నాము. పిటిషనర్ చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని, వ్యాజ్యాన్ని కొట్టేయాలిఖి అని కోరారు.

## యుద్ధ ప్రాతిపదికన సమస్యలను పరిష్కరించాలి

: గ్రీవెన్స్‌కు పోటెత్తిన అర్జీదారులు

**ప్యాపిలి నవంబర్ 14 ప్రభాతవార్త:**
ప్రజల సమస్యలను యుద్ధ ప్రాతిపదిక నపరిష్కరించాలని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పట్టణంలోని ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యే కోట్లకు వినతిపత్రాలను అందించారు. ఈ సందర్భంగా కోట్ల మాట్లాడుతూ ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుం డపరిష్కరించాలని, విధులను నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల నుండి సమస్యలతో కూడిన వినతి పత్రాలు స్వీకరించి యుద్ధ ప్రాతిపదికన ప్రజా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే అధికారుల ద్వారా పరిష్కరించారు. పోదొడ్డి గ్రామానికి చెందిన కదిరప్ప, సిద్ధపు పుల్లారెడ్డి తమ గ్రామంలో హైవే నుండి పొలాలకు వెళ్లేందుకు దారిని ఏర్పాటు చేయాలని కోరారు. పట్టణంలోని శ్రీరామ టాకీస్ వెనకాల కొత్త కరెంటు స్తంభాలను ఏర్పాటుచేసి వీధి దీపాలను అమర్చాలని వార్డు మెంబర్ వెంకటేష్, మనోహర్ లు కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు లక్కసాగరం లక్ష్మిరెడ్డి, మాజీ ఎంపీపీ తొప్పేల శ్రీనివాసులు, మైనారిటీ నాయకులు ఖాజా పీర్, హుసేనాపురం చంద్రశేఖర్, ఎస్ కె. వలి తదితరులు పాల్గొన్నారు...



## ఎర్రజెండాలన్ని..
# ఐక్యం కావాలి

: రాష్ట్రంలో కమ్యూనిస్టులు నూతన ప్రత్యామ్నాయం కావాలి
: మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలి
: విద్యారంగానికి మరణశాసనం రాస్తున్న కూటమి ప్రభుత్వం
: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జీ ఈశ్వరయ్య




**కర్నూలు నవంబర్ 14 ప్రభాతవార్త ప్రతినిధి :**
ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృశ్య ఎర్రజెండాలన్ని ఐక్యం కావలసిన అవస్యకత నెలకొందని, రాష్ట్రంలో కమ్యూనిస్టులు నూతన ప్రత్యామ్నాయం కావాలని మావోయిస్టు సోదరులు మీ ప్రాణాలు చాలా అమూల్యమైనవని జనజీవన స్రవంతిలోకి రావాలని ప్రజా ఉద్యమాలకు..

• వివరాలు 2లో



# పొదుపు సంఘాలపై అక్రమ మార్పులు.. అధికారుల తీరుపై మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం

**నంద్యాల, నవంబరు 14, ప్రభాతవార్తప్రతినిధిః** టీడీపీ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అవుతన్నా ఇంకా వైసీపీ ప్రభుత్వ కాలాన్ని తలపించేవిదంగానే కొందరు అధికారులు వ్యవహారిస్తున్నరని ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. గోస్పాడు మండలంలోని పలు గ్రామాల్లో గ్రామైక్య సంఘాలు, పొదుపు లక్ష్మీ సంఘాల పేరుతో అక్రమ మార్పులకు కొందరు సెర్ప్ అధికారులు ప్రయత్నించిన విషయం వెలుగులోకి వచ్చింది కానాల పల్లె గ్రామంలో ప్రస్తుతం ఎన్నికై విధులు నిర్వహిస్తున్న గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు వంగలి శివపార్వతిని పక్కన పెట్టి, అలాగే ఎటువంటి అవకతవకలు లేని పొదుపు సంఘాల్లో నాయకులను తొలగిస్తు ప్రతిపక్షానికి అనుకూలంగా



ఉన్న వ్యక్తులను ఏకపక్షంగా నియమించే ప్రయత్నం చేసినట్లు బయటపడింది. గ్రామ పొదుపు సంఘ సభ్యులతో సమావేశం పెట్టకుండా నోటీసులు ఇవ్వకుండా సంబంధిత కమిటీ సభ్యులతో చర్చించకుండా కొత్త గ్రూపులను సృష్టించడం బ్యాంకులకు అకౌంట్లు మార్చమని లెటర్లు పంపించడం వంటి చర్యలుకొందరు అధికారులు స్వచ్ఛందంగా చేపట్టినట్లు సమాచారం. ఈవిషయాన్ని గమనించిన గ్రామాల స్త్రీశక్తి సంఘ మహిళలు తీవ్ర అవేదన వ్యక్తం చేస్తు మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డిని సంప్రదించారు. వారి విన్నపం స్వీకరించిన ఆయన మహిళలతో కలిసి గోస్పాడు మండల స్త్రీశక్తి భవన్‌కు చేరుకొని అక్కడున్న అధికారులను నిలదీశారు. ప్రజాస్వామ్యంగా ఎన్నికైన కమిటీలను పక్కనపెట్టి ముందస్తు సమాచారం ఇవ్వకుండా సమావేశం కూడ పెట్టకుండా ఇలాంటి మార్పులు ఎలా చేస్తారు? అంటూ ఆయన అధికారులను గట్టిగాప్రశ్నించారు. అధికారులు ఇచ్చిన అస్పష్టమైన సమాధానాలు ఖండించిన బ్రహ్మానందరెడ్డి ప్రజల స్వాధీన హక్కులను దెబ్బతీసి ఇలాంటి చర్యలను టీడీపీ ప్రభుత్వం సహించదన్నారు. సమస్య పరిష్కారం అయ్యేవరకు నేను ఇక్కడి నుండి వెళ్లను అని స్పష్టం చేశారు. ఈలోపాలన్నింటిని వెటనే సరిచేయాలంటూ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు తాను కార్యాలయం వదలి వెళ్లబోనని మహిళలకు హామి ఇచ్చారు.

## 16న వాల్మీకి వనభోజన మహోత్సవం

**– ఎమ్మెల్యే, ఎమ్మెల్సీని ఆహ్వానించిన నాయకులు**



**ఆదోనిటౌన్, నవంబరు 14, ప్రభాతవార్త:** ఆదోని పట్టణంలోని జె.బి.గార్డెన్‌లో ఈనెల 16వ తేదీన వాల్మీకి వనభోజన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వాల్మీకి వనభోజన సేవా సమితి నాయకులు, మాజీ కౌన్సిలర్ నీలకంఠప్ప, మాజీ జెడ్పీటీసీ రాంభీం నాయుడు, రిటైర్డ్ పీడీ నరసయ్య తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే బి.టి.నాయుడు, ఎమ్మెల్యే పార్థసారథిలను కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. తప్పకుండా హాజరుకావాలని కోరారు. వాల్మీకి వనభోజన సేవా సమితి నాయకులు నాలుగిండ్ల గోపాల్, వాల్మీకి సాయి ప్రసాద్, ఫైల్వాన్, తాయన్న, వీరేష్, పాల్గొన్నారు.

## కష్టపడిన ప్రతి ఒక్కరికి పదవులు



**ఆస్పరి, నవంబరు 14,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పదవులు వస్తాయని ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ బిల్లేకల్ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ సర్కిలక్ష టిడిపి మాజీ ఎంపిపి మేడబోయిన రత్నమ్మకు ఆస్పరి సొసైటి పదవి, డైరెక్టర్లుగా మల్లికార్జున, సంజప్ప ఎన్నికైన సంధర్భంగా బానా సంచా కాల్చి సంభరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసినప్పుడే పదవులు పొంద వచ్చు అన్నారు. రాబోయే స్థానిక ససంస్థ ఎన్నికల్లో కూడా సత్తా చాటుతుదామన్నారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఆలూరు టిడిపి ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ అడ్వైజర్ కమిటీ మెంబరు జీవన్‌కుమార్, టిడిపి నాయకులు నర్సిరెడ్డి, తిమ్మన్న, కృష్ణయాదవ్, గోవిందు, శశిరెడ్డి, కృష్ణమూర్తి, సోమలింగ, శ్రీనువాసులు, కృష్ణమోహన్, రాజశేఖర్, తలారి కృష్ణ, నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



**వత్తికొండ,నవంబరు 14,ప్రభాతవార్త:** పట్టణంలోని ఆర్.ఆర్.స్కూల్ నందు బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవాఆరం జరిగిన కార్య క్రమంలో ఉపాధ్యాయులు, బాలలు చాచా నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకర్షించాయి. కరస్పాండెంట్ రాజారెడ్డి మాట్లాడుతు బావి తరాలలకు ఆకర్షవంతంగా నేటి బాలులే రేపటి పౌరులు అవుతారన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుతో పాటు క్రీడల పట్ల కూడా ఆసక్తి కలిగించాలని తెలిపారు. వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనపరిచిన ఇన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల మనుగడ.. ప్రశ్నార్థకం..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** చదువరులకు సమీపంలో ఉన్నాయి.. ఇందులో పదివేల మంది పఠనం చేస్తున్నట్లు అంచనా.. జిల్లాలో 310 గ్రామ గ్రంథాలయాలుండగా, అందులో 19 వేలు పుస్తకాలు ఉన్నట్లు, 5వేల మంది ప్రతిరోజూ పుస్తక పఠనం చేస్తున్నట్లు సంస్థ అధికారుల ద్వారా తెలుస్తోంది. **ఉద్యోగుల కొరత:–** గత పదేళ్లతో పోలిస్తే రోజువారిగా పుస్తక పఠనం చేసేవారి సంఖ్య తగ్గినట్లు గ్రంథాలయాల్లో ఏర్పాటు చేసిన పేరు నమోదు రిజిస్టర్‌ల ద్వారా తెలుస్తోంది. కారణం సరైన ఉద్యోగులు లేకపోవడం, ఉన్న చోట ఇంచార్జిలు వ్యవహారించడం, సకాలంలో గ్రంథాలయాలు తెరవక పోవడం చాలా చోట్ల పోస్టులు ఖాళీగా ఉండడంతో పాఠకులు గ్రంథాలయాలకు రాలేకపోతున్నట్లు తెలుస్తోంది. అలాగే టైపిస్ట్‌లు, అటెండర్‌లు లేకపోవడం, వాచ్‌మెన్‌లు, ముఖ్యంగా లైబ్రేరియన్‌ల నియామకం చేపట్టకపోవడంతో ఉద్యోగుల కొరత తీవ్ర స్థాయిలో ఉందని చెప్పవచ్చు.. **సెస్ ద్వారానే ఆదాయం:–** జిల్లా గ్రంథాలయాలకు స్థానిక సంస్థల సెస్ ముఖ్యమైన ఆదాయం..గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు సెస్ వసూలు చేసేవన్నులలో 8 శాతం జిల్లా గ్రంథాలయాలకు అందజేయాలి.. పలువురు గ్రంథాలయ సెస్‌ను వసూలు చేయడానికి ముందుకు రావడం లేదు.. మరి కొన్ని స్థానిక సంస్థలు సెస్ వసూలు చేసినా జిల్లా గ్రంథాలయ సంస్థకు చెల్లించడం లేదన్నట్లు తెలుస్తోంది..కొత్త పుస్తకాలు కూడా కొనడానికి కుదరలేదు..దీంతో 2007 సంవత్సరం నుండి గ్రంథాలయాలకు కొత్త పుస్తకాలను కొనగోలు చేపట్టలేదు.. 2021వ సంవత్సరం మాత్రం కొత్త పుస్తకాల కొనుగోలుకు రూ.కోటి లను ప్రభుత్వం విడుదల చేసినట్లు తెలుస్తోంది.తర్వాత ఇప్పటి వరకు కొత్త పుస్తకాలు ఊసే లేదు..గత 23 సంవత్సరాలుగా కొత్త పుస్తకాలను కొనుగోలు చేయకపోవడంతో ఉన్నపాత పుస్తకాలతోనే పలు గ్రంథాలయాల్లో సర్దుబాటు చేయాల్సి వస్తుంది..**58వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాలు:–** జిల్లాలో 14వ తేది నుండి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి.. ఇందులో భాగంగా 15వ తేది పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేసి మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించి, పుస్తక పఠనం ప్రాధాన్యతను వివరిస్తారు.. 16వ తేది గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించుకుంటారు.. 17న కవి సమ్మేళనం జరగనుంది.. 18న సాహిత్య సదస్సు నిర్వహించనున్నారు.. 19వ తేదిన విద్యార్థులకు డ్యాన్సు పోటీలను నిర్వహిస్తారు.. చివరి రోజైన 20వ తేదిన విద్యార్థులకు డిజిటల్ గ్రంథాలయాలపై అవగాహన సామూహిక పఠనం గురించి తెలియజేస్తూ వారోత్సవాలను ముగించనున్నారు..

## కూలీల ఆటోను ఢీకొన్న మరో ఆటో...

**– ఓ వ్యక్తి మృతి... పలువురికి గాయాలు – ఒకరి పరిస్థితి విషమం**



**మంత్రాలయం, నవంబరు14, ప్రభాతవార్త;** రెండు ఆటోలు ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందగా ఒకరి పరిస్థితి విషమంగా మారింది. వివరాల మేరకు మండల పరిదిలోని ఖగ్గల్లు గ్రామానికి చెందిన కూలీలు సుమారు 15 మంది కూలీలు ఓ ఆటోలో కర్ణాటకలోని రాయచూరు జిల్లా గుంజు పల్లి గ్రామంలో కేజీల ప్రకారం పత్తి ఏరడానికి వెళ్తున్న సమయంలో ఎదురుగా ఓ కూరగాయల ఆటో వచ్చి కూలీల ఆటోను బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో గ్రామానికి చెందిన కూలీ బోయ సీతారాముడు(45) అక్కడికక్కడే మృతి చెందాడు. అదేవిధంగా మరో మహిళా కూలీ రంగమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమె పరిస్థితి విషమంగా ఉంది. మిగిలిన కూలీలు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. రంగమ్మ ప్రస్తుతం రాయచూరులోని బాలంకి ఆసుపత్రిలో కోమాలో ఉంది. రాయచూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతి చంఎదిన వ్యక్తికి భార్య రంగమ్మ, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతి చెందిన కూలీ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గుండమాంజనేయస్వామి ఏర్పాట్ల పరిశీలన



**కొలిమిగుండ్ల, నవంబరు 14, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కోర్‌మాన్‌పల్లి గ్రామ సమీపంలో గల గుండమాంజనేయస్వామి దేవాలయం వద్ద నేడు కార్తీక శనివారం సందర్భంగా తిరునాల ఉన్నందున కొలిమిగుండ్ల సిఐ గుండమాంజనేయస్వామి దేవాలయ పరిసరాలకు వెళ్లి తిరునాల సందర్భంగా భక్తులుతీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి దర్శనానికి క్యూలైన్, కోళ్ళన్నల ఏర్పాటు స్థలం, అన్నదాన కార్యక్రమానికి ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ కమిటీ పెద్దలకు సిఐ పలు సూచనలు చేశారు.

## చిన్నస్థాయి ఉద్యోగులపై బలప్రయోగం చేయడం హేయమైన చర్య..



**ఆళ్లగడ్డ, నవంబరు 14, ప్రభాతవార్తః** విజయా మిల్క్‌డైయిరీ ఎన్నికలకు సంబంధించి విధులు నిర్వహించేందుకు వెళ్తున్న ఇద్దరు ఉద్యోగులను ప్రత్యర్థులు బలవంతంగా వాహనంలో ఎక్కించుకోని వెళ్లడం హేయమైన చర్య అని మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం ఆళ్లగడ్డలో గుర్తుతెలియని వ్యక్తులు విజయా మిల్క్ డైయిరీ ఎన్నికలకు సంబంధించి విదులు నిర్వహించేందుకు వెళ్తున్న ఇద్దరు ఉద్యోగులు టిఫిన్ చేస్తుండగా వాహనంలో బలవంతంగా ఎక్కించుకొని వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. ఈవిషయంపై ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సంప్రదించి ఆళ్లగడ్డ పట్టణ స్టేషన్ సిఐ యుగందర్‌ను కలిసి సంఘటన పూర్వపరాలను వివరించారు. అనంతరం ఆయన మాటాడుతూత రాష్ట్రంలో అనాగరిక పాలన కొనసాగుతుందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇంత చిన్నస్థాయి ఉద్యోగులను కూడ ప్రత్యర్థులు టార్గెట్‌చేయడం ఎంతో హేయమైన చర్య అన్నారు. గతంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు మ్యాక్స్ చట్టాలు తీసుకువచ్చి చైర్మన్‌లను ఏ పార్టీ ప్రభుత్వం వచ్చినా మార్చకుండా చట్టం చేయడం జరిగిందని ఇప్పుడు అదే ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉందని నిబంధనలు తగ్గలో తొక్కి అదేప్రభుత్వం బెదిరింపులకు పాల్పడడం చాల బాధకరమని తీవ్రంగా ఖండిచారు.ఈ విషయాన్ని తాము ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అవసరమైతే కోర్టుద్వారా కూడ న్యాయపోరాటం చేసి డైయిరీని దక్కించుకుంటామని ఆయన తెలిపారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



**కొత్తపల్లె, నవంబరు 14, ప్రభాతవార్తః** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని వాటిని ప్రతిఒక్కరు వినియోగించుకొని విజ్ఞానవంతులు కావాలని గ్రంథాలయ అధికారి అన్నారు. ఆయన శుక్రవారం గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నవంబరు 14 జవహార్‌లాల్ నెహ్రూ జయంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గ్రందాలయాలను విద్యార్థులు, పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని పుస్తకపఠం ద్వారా మంచి విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. శ్రీరాజరాజేశ్వరీ హైస్కూల్ ఉపాధ్యాయులు రాధ కుమారి, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ పంట సామాజిక తనిఖీ



**ఆత్మకూరు, నవంబర్ 14, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాలలో రైతన్నలు సాగు చేసిన మొక్కజోన్న పంట కోత ప్రయోగంపై నంద్యాల జిల్లా వ్యవసాయశాఖ అధికారి నన్ను వెంకటేశ్వర్లు, ఆత్మకూరు వ్యవసాయశాఖ డివిజన్ ఇంచార్జీ అధికారిణి హేమలత ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని బాపనంతాపురం, నల్లకాల్వ పంట పొలాలో రైతులు కోత కోసిన మొక్కజోన్న పంటలను పరిశీలన చేశారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి మాట్లాడుతూ గ్రామాలలో కౌలు రైతులను గుర్తించి కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. కౌలు కార్డుల వలన ఈ – పంట, పంట నష్టపరిహారం అన్నదాత సుఖీభవ పథకాలు లబ్ధిపొందే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పంట కోత నిర్వహణపై రైతులకు అవగాహన కల్పించారు. పంట నమోదుపై సామాజిక తనిఖీలలో భాగంగా రైతులు మొక్కజోన్న పంటను కొనుగోలు చేసే విదంగా ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని అన్నారు. రైతు సేవా కేంద్రాలలో ప్రతి 3వశనివారం స్వర్ణా ఆంధ్ర, స్వచ్ఛంధ్ర కార్యక్రమం నిర్వహించే విదంగా వ్యవసాయ అధికార యంత్రాంగం పనిచేస్తుందని తెలిపారు. రైతు సేవా కేంద్రం సిబ్బందిని రైతు యెక్క భూమి వివరాలను రైతు రిజిస్ట్రి పోస్టల్ నందు నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరి వెంటా రైతులు, అధికారులు, పాల్గోన్నారు.

## న్యాయవాదిపై దాడి యత్నంకు నిరసనగా విదులు బహిస్కరణ



**కోవెలకుంట్ల, నవంబరు 14,ప్రభాతవార్త :** చిత్తూరు జిల్లా పుత్తూరులో న్యాయవాదిపై దాడి యత్నము చేసినందుకు నిరసనగా కోవెలకుంట్ల బార్ అసోసియేషన్ అధ్యర్యంలో శుక్రవారము లాయర్లు విదులను బహిస్కరించి కోర్టు బయట నిరసన తెలిపారు. ఈ నెల 11వ తేదిన పుత్తూరు కోర్టు నందు ప్రతివాది కారుతో గుద్ది చంపడానికి ప్రయత్నించడము జరిగిందన్నారు. న్యాదివాదిపై జరిగినదాడి నిరసిస్తు ఈ రోజు కోర్టు విదులు బహిస్కరిస్తున్నామని చెప్పారు. ఈకార్యక్రమంలో సీనియర్ లాయర్లు సాయికృష్ణమూర్తి మదుసూదనరెడ్డి బాలమురళీకృష్ణ, జియల్ నరసింహులు, తిరుపతయ్య, నాగేషు, రమేష్ చంద్రుదు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**– డిఎల్‌డిఓ రమణారెడ్డి – ప్రజలకు అందుబాటులో సచివాలయం సిబ్బందిపై డిఎల్‌డిఓ ఆగ్రహం..**



**వెల్దుర్తి, నవంబర్14, ప్రభాతవార్త ;** సచివాలయం ఉద్యోగులు తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డిఎల్‌డిఓ రమణారెడ్డి హెచ్చరించారు.స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం డిఎల్‌పిఓ లక్ష్మీ,ఎంపిడిఓ సుహాసినమ్మ, డిప్యూటీ ఎంపిడిఓ రవికిశోర్‌తో కలిసి డిఎల్‌డిఓ సచివాలయం ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు.ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమపథకాలు ప్రజలు వివరించి అర్హులైన వారికి అవి అందేలా చూడాలన్నారు.అటెండెన్స్‌కు ఎటువంటి మినహాయింపు లేదన్నారు.మూమెంట్ రిజిష్టర్‌లో మీరు ఎక్కడికి వెళ్తున్నారా నమోదు చేయాల్సిందేనన్నారు.జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు మీకు అప్పజెప్పిన సర్వేలన్నీ పూర్తిచేయాలన్నారు. నిర్వహిస్తున్న తరుణంలో గుంటుపల్లి గ్రామానికి చెందిన తెదేపా నాయకులు ఈదుల వెంకటరాముడు వెళ్లి తమ గ్రామానికి ప్రత్యేకపంచాయతీగా చేయాలని డిఎల్‌డిఓకు విన్నవించారు. మండల అధికారులను అడిగి విషయం తెలుసుకుంటానని ఆయనకు హామీ ఇచ్చారు. సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాలు తనీఖీ



**క్రిష్ణగిరి, నవంబర్ 14, ప్రభాతవార్త :** మండల పరిదిలోని కంభాలపాడు గ్రామంలో ఉండే ఉన్నత పాఠశాల,బాలికల పాఠశాల ను అసిస్టెంట్ పరీక్షల అధికారి గోవిందనాయక్ తనీఖీ చేశారు.ఆయన పరీక్షలు నిర్వహించడానికి అనువైన వసతులను పరిశీలించారు. తదనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పరీక్ష కాలం దగ్గర పడుచున్నందున విద్యార్థులకు పరీక్షల్లో మంచి మార్కులు సాదించే దిశగా వారిని తీర్చిదిద్దాలన్నారు. వీలైతే విద్యార్థుల తల్లిదండ్రు లతో సమావేశం ఏర్పాటు చేసి వారి పిల్లలను రాబోవు పరీక్షలకు సంసిద్దం చేసి మంచి మార్కులు సాదించేలాగ కృషి చేయాలన్నారు. క్రిష్ణగిరి పాఠశాల హెడ్మా స్టర్ శేఖర్, కంభాలపాడు ప్రధానపాద్యాయుడు వెంకటేశ్వర్లు,సీనియర్ అసిస్టెంట్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## 21నుంచి సాగు నీరు విడుదల అయ్యేలా చూస్తా..



**గోనెగండ్ల, నవంబరు 14, ప్రభాతవార్త :** గాజులదిన్నె ప్రాజెక్టు కింద రబీలో సాగు చేసుకుంటున్న ఎమ్మిగనూరు, కోడుమూరు,పత్తికొండ ప్రాంతాల ఆయకట్టు రైతులకు ఈ నెల 21వతేది నుంచి సాగు నీరు విడుదల అయ్యేలా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి నీటి విడుదలకు కృషి చేస్తానని జిల్లా ఇరిగేషన్ ఎస్‌ఈ బాలచంద్రరెడ్డి తెలిపారు. శుక్రవారం గాజులదిన్నె ప్రాజెక్టు సాగునీటి సంఘం అధ్యక్షుడు,సభ్యులు కర్నూలు జలవనరుల కార్యాలయంలో ఎస్‌ఈని కలిశారు. జీడీపీ సాగునీటి సంఘం సభ్యులు చేసుకున్న తీర్మాణం పత్రంను ఎస్‌ఈకి అందజేశారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఈనెల 21 నుంచి ఆయకట్టు రైతులకు రబీ సాగుకు నీరు విడుదల అయ్యేలా చూస్తామని ఎస్‌ఈ హామీ ఇచ్చినట్లు సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా సాగు నీటి సభ్యులు మాట్లాడుతూ ఈ ఏడాది ప్రాజెక్టు కింద దాదాపు 12500 నుంచి 13వేల ఎకరాల వరకు సాగు కావచ్చునని తెలిపారు. జీడీపీ సాగునీటి సంఘం అధ్యక్షుడు మల్లికార్జున గౌడ్, మద్దయ్య, కౌలుట్ల, పురుషోత్తం రెడ్డి, లింగన్న పాల్గొన్నారు.

## గ్రంథాలయాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**దేవనకొండ, నవంబరు14, ప్రభాతవార్త;** దేవనకొండలోని గంథాలయంలో శుక్రవారం 58వ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రంథాలయ సహాయకులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ రంగ లక్ష్మి భర్త బండ్లయ్య పాల్గొని భారతదేశ తొలి ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని చెప్పారు. అక్షరాస్యత సాధిస్తే దేశం అభివృద్ధి వైపు పయనిస్తుందన్నారు. గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని విద్యార్థులు ఔత్సాహికులు వీటిని ఉపయోగించుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు, పత్రికలు ఉంటాయని వాటిని ప్రతిఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. గ్రంథాలయాలకు విద్యార్థులు క్రమం తప్పకుండా వస్తే పోటీ పరీక్షలకు కావాల్సిన సమాచారం లభిస్తుందన్నారు. జ్ఞాన సుధ పాఠశాల, భారతి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు



**గడివేముల, నవంబరు 14, ప్రభాతవార్త;** గడివేముల శాఖ గ్రంథాలయంలో శుక్రవారం 58వ గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రంథాలయాధికారి వి.వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో గడివేముల సర్పంచ్ రమణమ్మ, మాజీ జెడ్పీటీసీ బి.సీతారాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేశం సత్యనారాయణరెడ్డిలు పాల్గొని భారతదేశ తొలి ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమూన్నన ప్రారంభించారు. దేశం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని చెప్పారు. అక్షరాస్యత సాధిస్తే దేశం అభివృద్ధి వైపు పయనిస్తుందన్నారు. గడివేముల సర్పంచ్ రమణమ్మ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని విద్యార్థులు ఔత్సాహికులు వీటిని ఉపయోగం చుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. మాజీ జెడ్పీటీసీ సీతారామిరెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు, పత్రికలు ఉంటాయని వాటిని ప్రతిఒక్కరూ ఉపయోగించు కోవాలన్నారు. గ్రంథాలయ అధికారి వి.వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలకు విద్యార్థులు క్రమం తప్పకుండా వస్తే పోటీ పరీక్షలకు కావాల్సిన సమాచారం లభిస్తుందన్నారు. మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, పాణ్యం మార్కెట్ యార్డు డైరెక్టర్ రమణారెడ్డి, గ్రామాధ్యక్షులు బాల సంజీవరెడ్డి, వెంకట కృష్ణారెడ్డి, రమణారెడ్డి, షఫీవుల్లా, వంగాల బాల్‌రెడ్డి, గ్రామ ప్రజలు, పాఠకులు పాల్గొన్నారు.

## ఘనంగా 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు



**కోవెలకుంట్ల, నవంబరు 15, ప్రభాతవార్తః** 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా నంద్యాల జిల్లా కోవెలకుంట్ల మండలం కోవెలకుంట్ల శాఖ గ్రంధాలయంలో గ్రంధాలయ అధికారి జి బాలతిమ్మారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పంచాయితీరాజ్ విశ్రాంత అధికారి నాగయ్య పాల్గొన్నారు. పండింట్ జవహార్ లాల్ నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథి నాగయ్య మాట్లాడుతూ బాలల దినోత్సవం మరియు నెహ్రు జయంతి గురించి బాలలకు తెలియజేశారు. గిద్దలూరు గ్రామ గ్రంధాలయ పుస్తక నిక్షిప్త కేంద్రం నిర్వాహకులు టి మద్దిలేటి శాఖ గ్రంధాలయ అటెండర్ బేల్తాజరు, మరియు గ్రంధాలయ పాఠకులు పాల్గొన్నారు.

## ఈ నెల 20 వరకు గ్రంధాలయ వారోత్సవాలు



**నందికొట్కూరు,నవంబరు 14,ప్రభాతవార్త:** ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహించబడుతాయని గ్రంధాలయాధికారి మురళీధర్ తెలిపారు,. శుక్రవారం గ్రంధాలయంలో మాజీ ప్రధాని స్వర్గీయ నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళీలు అర్పించారు. వారోత్సవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 15వ తేదీ పుస్తక ప్రదర్శన, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, పాఠకులు, 16న గ్రంధాలయ ఉద్యమకారులను స్మరించుకోవడం, 17న హైస్కూల్ బాలుర విభాగం నందు ఎస్సే రైటింగ్ మరియు ఎలక్ట్రిషన్ కాంపిటీషన్స్, 18న బాలికల హైస్కూల్ నందు సీనియర్స్ జూనియర్స్ వ్యాసరచన పోటీలు, 19న శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళా దినోత్సవం జరపడం మరియు బాలికల విభాగం జూనియర్స్ మరియు సీనియర్స్ ఎలక్ట్రిషన్ కాంపిటీషన్స్ పోటీలు, 20న పోటీలలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథులచే బహుమతి ప్రధానోత్సావం మరియు వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు.

## దేశానికి స్వర్గీయ మాజీ ప్రధాని నెహ్రూ సేవలు మరువలేనివి



**నంద్యాల హాస్పటల్,నవంబరు 14,ప్రభాతవార్త:** దేశానికి పండింట్ జవహార్ లాల్ నెహ్రూ చేసిన సేవలు మరువలేనివని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ మాజీ సభ్యురాలు ఎరుకల రాజేశ్వరమ్మ తెలిపారు. శుక్రవారం నెహ్రూ 136వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి బాలబాలికలు ఘనంగా నివాళీలు అర్పించారు. ఆమె మాట్లాడుతు నెహ్రూ మంచి పరిపాలనాదక్షుడని, రాజకీయాలలో శక్తివంతమైన నాయకుడిగా ఎదిగారని,మొదటి దేశ ప్రధానిగా ఆయన ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని ఆమె కొనియాడారు. అనంతరం చిన్నారులకు స్వీట్లను పంపిణి చేశారు. వార్డెన్ ఎన్.నాగలక్ష్మి, సిబ్బంది లక్ష్మిదేవి, సౌజన్య, కమలాభీ, మమత, రేవతి పాల్గొన్నారు.

## ఎర్రజెండాలన్ని.. ఐక్యం కావాలి

**(మొదటి పేజీ తరువాయి ) :** నిర్వహించి ప్రజలకు అండగా నిలుద్దామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జీ ఈశ్వరయ్య కోరారు. శుక్రవారం సీఆర్ భవన్ లో సీపీఐ కర్నూలు జిల్లా కౌన్సిల్ సమావేశం సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు కె రామాంజనేయులు, సీనియర్ నాయకులు పీ రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ లెనిన్ బాబు, పూర్వపు జిల్లా కార్యదర్శి పీ భీమలింగప్పలు హాజరైనారు. జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ లెనిన్ బాబు సంతాపతీర్మాణం ప్రవేశపెడుతూ ఇటీవల మృతి చెందిన సీపీఐ పూర్వపు జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు స్టాలిన్ బాబు, కర్నూలు జిల్లా చిన్నటేకురా బస్సుప్రమాదంలో మృతి చెందిన 19 మంది మృతులకు, తెలంగాణా రాష్ట్రం బస్సుప్రమాదంలో మృతి చెందిన వారికి, డిల్లీ బాంబుపేలుళ్ళలో మృతులకు, మృతి సీపీఐ నాయకులు రామానాయులు, హనుమంతు, తిమ్మప్ప, పార్వతమ్మలకు నివాళులు అర్పిస్తూ రెండునిముషాలు మౌనం పాటించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఈశ్వరయ్య మాట్లాడుతూ. నేపాల్ లో 9 కమ్యూనిస్టుపార్టీలు ఏకమై కార్యచరణ ప్రకటించి ఒక వేదికపైకి వచ్చినట్లు ఇక్కడ కూడా ఎర్రజెండాలు అన్ని ఐక్యం కావలసిన అవస్యకత ఉందన్నారు. కేంద్రప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో వందలాది మావోయిస్టు పార్టీ నేతలను, సభ్యులను హత్య చేస్తుందని 2026 మార్చి 31 నాటికి మావోయిస్టు రహిత దేశంగా మారుస్తానని చెపుతుందన్నారు. ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితుల దృశ్య మావోయిస్టుల ప్రాణాలు ఎంతో అమూల్యమైనవని వారు జనజీవన స్రవంతిలోకి రావాలన్నారు. ప్రజాఉద్యమాలు నడిపి ప్రజలకు అండగా నిలుద్దామని పిలుపు నిచ్చారు. కూటమి ప్రభుత్వం విద్యారంగానికి మరణ శాసనం రాస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో 4111 పాఠశాలలు మూసివేశారని, యూనివర్శిటీలో ఖాళీగా ఉన్న వేలాది పోస్టులను భర్తీ చేయడం లేదన్నారు. మెడికల్ కళాశాలలు (ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పా సామాన్యులకు వైద్యవిద్యను అందని ద్రాక్షా మారుస్తుందన్నారు. విశాఖ ఉక్కుప్రైవేటీకరణకు అధ్యుడు చంద్రబాబునాయుడని ఆరోపించారు. రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని, లక్షలాది టీఎంసీల నీల్లు వృదాగా సముద్రంలో కలసి పోతున్నా పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాఉద్యమాలు బలోపేతం చేసి పార్టీ నిర్మాణం పెంచుకోవాలని బూర్జువా రాజకీయ పార్టీల మీద ఆధారపడి నష్టపోతున్నామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాల్లో విజయం సాధించడానికి ప్రతి అవకాశంను వినియోగంచుకోవాలన్నారు. ఈనెల 18 సామాజిక న్యాయం పేరుతో జాతీయ సమితి ఇచ్చిన పిలుపు మేరకు జనగణతోపాటు కులగణన చేయాలని, 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్ తో ఆందోళనలు చేయాలన్నారు. డిశంబరు 26వ తేది తెలంగాణా రాష్ట్రం ఖమ్మంలో నిర్వహించు శతజయంతి ఉత్సవాల ర్యాలీలో వేలాది మంది పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కమ్యూనిస్టులకు చావులేదని ఈదేశంలో పేదరికం ఉన్నంత కాలం కమ్యూనిస్టులు ఉంటారని నిరూపించాలన్నారు. అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె శ్రీ రామాంజనేయులు మాట్లాడుతూ రాబోయో స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాల్లో పోటీ చేయడమే కాకుండా విజయం సాధించేందుకు ప్రయత్నం చేయాలన్నారు. అనంతరం సీపీఐ సీనియర్ నాయకులు పీ రామచంద్రయ్యలు ప్రసంగించారు. జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య కార్యదర్శి నివేధిక సమర్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, లలితమ్మ, శ్రావణి, రాజసాహెబ్, రామకృష్ణారెడ్డి, నబి రసూల్, మద్దిలేటి శెట్టి, భాస్కర్ యాదవ్, చంద్రశేఖర్,విరుపాక్షి సుదర్శనం కారుమంచి, రాజు రాజుశ్రీనివాసులు వివిధ ప్రజాసంఘాల నాయకులు, కౌన్సిల్ సభ్యులు, ఆహ్వానితులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండాలి



**మహానంది, నవంబరు 14,ప్రభాతవార్తః** గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి ఐపిఎస్ అధికారిని నంద్యాల జిల్లా అడిషనల్ పోలీస్ అధికారిని జావలి సూచించారు. శుక్రవారం నంద్యాల జిల్లా మహానంది పోలీస్‌స్టేషన్‌ను తనిఖీచేశారు. స్టేషన్‌లో పలు రికార్డులను తనిఖీచేసి పలు విషయాల గురించి ఎస్ఐ రాంమోహన్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.

## ఇంటిస్థలం వివాదంపై ఆర్డీఓ విచారణ

**క్రిష్ణగిరి, నవంబర్ 14, ప్రభాతవార్త :** మండల పరిదిలోని చిట్యాల గ్రామంలో ఇంటి స్థలం విషయంపై జరిగిన వివాదంపై పత్తి కొండ ఆర్‌డిఓ భరత్ నాయక్ శుక్రవారం గ్రామంలో విచారణ చేపట్టారు.వివాధ స్థలంను పరిశీలించారు.మీకు ఇంటి పట్టా ఇచ్చే వరకు ఎవరు నిర్మాణాలు చేపట్టకూడదన్నారు.ఎవ రైనా నిభంధనలు అతిక్రమిస్తే వారిపై కేసులు నమోదు చేయడమే కాక చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.దీనిపై అధికారులతో సమగ్ర విచారణ నిర్వహించి స్థలం నిరూపణ అయ్యే దాక ఇక్కడ ఎవ్వరు ఏ పనులు చేపట్టకూడదని ఆదేశించారు. ఇన్‌ఛార్జ్ తహసీల్దార్ రాజేశు,వి.ఆర్.ఓ నాగరత్నమ్మ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు బాధ్యతతో, నిబద్ధతతో విధులు నిర్వహించాలి

**: పాఠశాలల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వండి : జిల్లా కలెక్టర్ రాజకుమారి**

**నంద్యాల, నవంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి :** విద్యార్థుల భవిష్యత్తును బంగారంగా తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో పాఠశాల ప్రధానో పాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారులతో కలిసి పదవ తరగతి ఫలితాలు, విద్యార్థుల హాజరు, పాఠశాల పరిశుభ్రత, మధ్యాహ్న భోజన పథకం, అపార్ ఐడి తదితర అంశాలపై ఉపాధ్యాయులతో సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఈఓ జనార్దన్ రెడ్డి, ఎస్ఎస్ఏ పిఓ ప్రేమనాథ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్న సామర్థ్యాన్ని గుర్తించి వారి భవిష్యత్తును బంగారంగా తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందన్నారు. పాఠశాలలో విద్యార్థుల విద్య, ప్రవర్తన, పరిశుభ్రత, సామాజిక నైపుణ్యాల పెంపుదల తదితర అభివృద్ధి కార్యక్రమాలన్నీ ఉపాధ్యాయుల శ్రద్ధతోనే సాధ్యమవుతాయని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, సహ విద్యార్థులతో ఎలా మెలగాలి, గురువులను గౌరవించడం, తల్లిదండ్రులతో సమన్వయం వంటి అంశాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. అదేవిధంగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు వంద శాతం హాజరు నమోదు చేయడం అత్యంత ముఖ్యమని సూచించారు. మధ్యాహ్న భోజన నాణ్యత, అపార్.దీ పోర్టల్ పని పురోగతి, విద్యార్థుల సమాధానపత్రాల కరెక్షన్ వంటి అంశాల్లో ప్రత్యేక



శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. డీఈఓ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి విద్యార్థిని విద్యావంతునిగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. పదవ తరగతి ఫలితాల్లో జిల్లా ఉన్నతస్థానంలో నిలవాలని, విద్యార్థులకు అసౌకర్యాలు కలగకుండా ప్రతీ పాఠశాలలో సౌకర్యాల మెరుగుదలపై దృష్టిసారించాలని సూచించారు.

# కర్నూలులో సహకార వారోత్సవాలు ..

**: సహకార పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా సహకార శాఖాధికారి**
**: నవంబర్ 14 నుంచి 20 వరకు జిల్లాలో వారోత్సవాలు**

**కర్నూలు, నవంబర్ 14, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాల కార్యక్రమాలు శుక్రవారం కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆవరణలో ప్రారంభమయ్యాయి. జిల్లా సహకార శాఖాధికారి జి. వెంకట కృష్ణ సహకార పతాకాన్ని ఆవిష్కరించి వారోత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ముఖ్య కార్యనిర్వాహణాధికారి పి. రామాంజనేయులు, డిప్యూటీ జనరల్ మేనేజర్లు కె. ఉమామహేశ్వర రెడ్డి, బి. సునీల్ కుమార్, బి.వి. నాగి రెడ్డి, అసిస్టెంట్ జనరల్ మేనేజరు సి. త్రినాథ రెడ్డి, జిల్లా సహకార ఆడిట్ అధికారి చెన్నమ్మ, కో ఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రారు నాగరమణయ్యతో పాటు బ్యాంకు సిబ్బంది, సహకార శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన జిల్లా సహకార శాఖాధికారి జి. వెంకట కృష్ణ సహకార వారోత్సవాల ప్రధాన లక్ష్యాలను వివరించారు. రైతుల సామాజిక-ఆర్థిక అభివృద్ధిలో సహకార సంఘాలు పోషిస్తున్న కీలక పాత్రను ప్రస్తావిస్తూ, సహకార భావనను జిల్లావాసులు మరింతగా అలవర్చుకోవాలని సూచించారు. రాష్ట్రం మరియు దేశ సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో సహకార సంస్థలు వహిస్తున్న ప్రాధాన్యతను హైలైట్



చేశారు. సహకార విజయగాథలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను రూపొందించడంలో సహకార వారోత్సవాలు కీలక వేదికగా నిలుస్తాయని తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం.

**మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు**



**ఆదోని నవంబర్ 14 ప్రభాతవార్త :**
సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఆరోగ్యానికి గొప్ప వరమని మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్చార్జి మీనాక్షి నాయుడు ఉన్నారు. శుక్రవారం ఆయన స్వగృహం నందు 11 మంది లబ్ధిదారులకుగాను 4.65,650 విలువైన చెక్కులు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందజేశారు. ఆదోని నియోజకవర్గం ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ అనే ఒక గొప్ప వరం హాస్పిటల్ ఖర్చులను సీఎం కి పంపిన వెంటనే రిలీఫ్ ఫండ్ రూపంలో అందించడం ప్రభుత్వం చిత్తశుద్ధిని చూపిస్తుందని అన్నారు. లబ్ధిదారుల తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఆయన నివాసం నందు ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప. టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు. రాష్ట్ర హౌసింగ్ డైరెక్టర్ రామకృష్ణ. మండల అధ్యక్షుడు శివప్ప. విరుపాక్షి. పీరా తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ బిసి ఎస్సి వెల్ఫేర్ హాస్టల్స్ నందు బాలల దినోత్సవ వేడుకలు

**కర్నూలు నవంబర్ 14 ప్రభాతవార్త ప్రతినిధి :** బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి ఆధ్వర్యంలో లీగల్ సర్వీసెస్ కమిటీ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు మరియు కంటి డాక్టర్ కే. స్వాతి సౌజన్యముతో బిసి ఎస్సి వెల్ఫేర్ హాస్టల్స్ నందు ఏర్పాటు చేసిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి. జడ్జి మాట్లాడతూ జవహర్ లాల్ నెహ్రు యొక్క బాల్యం, విద్యాభ్యాసం, దేశానికి ఆయన చేసిన సేవను గురించి తెలియజేసారు. విద్యా హక్కు చట్టం, బాలల హక్కుల గురించి, పేదరికం, నిరక్షరాస్యత, బాల కార్మిక సమస్య, అక్రమ రవాణా మరియు చట్టపరమైన అవగాహనను గురించి విద్యార్దులకు వివరించారు. దృష్టిలోపం గల పిల్లలకు ఉచిత కంటి అద్దాలు, మందులను జిల్లా జడ్జి చేతుల మీదుగా పిల్లలకు అందజేశారు. అనంతరం వ్యాస రచన, చిత్రలేఖన పోటీలలో గెలుపొందిన



విద్యార్దులకు సర్టిఫికెట్లు, బహుమతులను జిల్లా జడ్జి చేతుల మీదుగా అందజేసారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ విజయ, డీసి పిఓ శారద, కంటి డాక్టర్ కే. స్వాతి, లీగల్ సర్వీసెస్ కమిటీ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, యస్ సి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మద్దిలేటి, మూడవ పట్టణ సీఐ శేషయ్య, హాస్టల్స్ వార్డెన్స్ రజని, శైలజ సులోచన, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు

# పాత్రికేయునిపై అంగన్వాడీ వర్కర్ల పిర్యాదు

**డోన్ నవంబర్ 14 ప్రభాతవార్త:**
ప్యాపిలి. మండలంలోని గ్రామాలకు ఉదయమే వెళ్లి విలేకరి పేరుతో వసూళ్లకు పాల్పడుతు అంగన్వాడి సెంటర్లకు మద్యం సేవించి అసభ్యంగా మాట్లాడుతున్నాడని శుక్రవారం రోజు డోన్ డీఎస్పీ శ్రీనివాస కి అంగన్వాడి వర్కర్లు ఫిర్యాదు చేశారు..

# శ్రీశైల దేవస్థానం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు



**శ్రీశైలం ప్రాజెక్టు నవంబర్ 14, ప్రభాతవార్త :**
కార్తీకమాసోత్సవాల నిర్వహణలో భాగంగా దేవస్థానం శుక్రవారం నాడు కార్తీక వనసమారాధన కార్యక్రమాన్ని ( కార్తీకవనభోజనాలు) నిర్వహించింది. ఆలయ ఈశాన్యభాగంలోని రుద్రవనంలో (రుద్రా పార్కులో) ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ వనసమారాధనలో (వనభోజనాలలో) శ్రీశైలదేవస్థానం అన్నీ విభాగాల అధికారులు, పలువురు సిబ్బంది కుటుంబసమేతంగా పాల్గొన్నారు. అదేవిధంగా పలుస్థానిక ప్రభుత్వశాఖల అధికారులు, సిబ్బంది కూడా పాల్గొన్నారు. కార్యక్రమములో ముందుగా సంప్రదాయాన్ని అనుసరించి రుద్రవనములోని ఉసిరిచెట్టుకు సంప్రదాయబద్ధంగా పూజాదికాలు జరిపించబడ్డాయి. ఈ కార్యక్రమములో దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు మరియు పలువురు ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు. ధర్మకర్తల మండలి అధ్యక్షులు, కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ వైదికసంస్కృతీ, సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా మరియు ఆలయ సంప్రదాయాలపై అందరికి అవగాహన కల్పించాలనే భావనతో ఈ వనసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సంప్రదాయబద్ధంగా వనభోజనాలు చేయడం వలన విశేషఫలితం లభిస్తుందని పురాణాలు పేర్కొంటున్నాయన్నారు. శ్రీశైలమహాక్షేత్రంలో వనభోజనాలు ఆచరించడం వల్ల మరింత ఫలితం లభిస్తుందన్నారు.

# సామాన్యులకు వైద్యసేవల బలోపేతం కోసం కృషి

**- ఎంపీ బైరెడ్డి శబరి**



**నంద్యాల, నవంబరు 14, ప్రభాతవార్త ప్రతినిధిః**
భారతదేశంలో సామాన్యులకు ఆధునిక వైద్యసేవలు బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని నంద్యాల పార్లమెంటు సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటి ఫ్లోర్ లీడర్, పార్లమెంట్ హౌస్ ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిటీ మెంబరు డా.బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం న్యూఢిల్లీ పార్లమెంటు హౌస్‌లో ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో భారతదేశంలో దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి నివారణ నిర్ధారణ చికిత్స నిర్వహణ అనే అంశంపై ముఖ్య సమావేశం జరిగిందన్నారు. భారతదేశంలో పెరుగుతున్న మూత్రపిండ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు నివారణ గురించి భారతదేశంలో సీకెడి వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో సామాన్య ప్రజలకు అందుబాటులో వైద్యసేవలు ముందస్తు జాగ్రత్తలు గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన మరింత బలోపేతం కావాలని సమావేశంలో తీర్మానించినట్లు ఎంపీ బైరెడ్డి శబరి పేర్కొన్నారు.

# భవన క్రమబద్ధీకరణకు సదవకాశం..

**:నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**
**కర్నూలు కార్పొరేషన్. నవంబర్ 14. ప్రభాతవార్త :**
బీపీఎస్, ఎల్ఆర్‌యస్‌లను సమర్థవంతంగా అమలపరచాలి.. అక్రమ నిర్మాణాలపై చర్యలు వేగవంతం బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్, లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ పథకాల సదవకాశాన్ని కర్నూలు నగర పరిధిలో పౌరపాట్లకు తావులేకుండా సమన్వయంతో సమర్థవంతంగా అమలుపరచాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పట్టణ ప్రణాళిక సిబ్బందికి ఆదేశించారు. శుక్రవారం ఎస్బిఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఓపెన్ ఫోరం కార్యక్రమాన్ని నిర్వహించి, పలువురు ప్రజల నుండి అనుమతుల అర్జీలు స్వీకరించారు. అనంతరం కమిషనర్ ప్లానింగ్ కార్యదర్శులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అనుమతి లేకుండా నిర్మించిన భవనాలు, లేఅవుట్ల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం ఇచ్చిన నేపథ్యంలో బీపీఎస్, ఎల్ఆర్‌యస్ పథకాలను నిర్మాణదారులు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి, అక్రమ కట్టడాలు, అనుమతికి విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలను గుర్తించి నోటీసులు జారీ చేయాలని చెప్పారు. వచ్చే ఏడాది జనవరి 23 నాటికి ఎల్ఆర్ఎస్, మార్చి చివరి వరకు బీపీఎస్ గడువు కొనసాగుతుందని, ఆలోపు క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తిచేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ ప్రతిరోజూ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. బిపిఎస్ పథకానికి 120 రోజుల్లోగా ద్వారా లైసెన్స్ పొందిన టెక్నికల్ పర్సన్లు (ఎల్‌టీపీ) దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేయాలని కమిషనర్ తెలిపారు. జనవరి 1ల 1986 నుండి ఈ ఏడాది ఆగస్టు 31 లోపు జరిగిన నిర్మాణాలకు క్రమబద్ధీకరణ బీపీఎస్ పథకం వర్తిస్తుందన్నారు. 60 గజాల్లోపు (జీ+1) నివాస భవనాలకు బీపీఎస్ వర్తించదని, 1997 డిసెంబర్ 31కి ముందు నిర్మాణాలకు పీనలైజేషన్ రుసుముల్లో 25 రాయితీ, నోటిఫైడ్ మురికివాడల్లో 50 రాయితీ ఉంటుందని వివరించారు. ఇందుకు యాజమాన్య హక్కు పత్రం, ఎన్కంబరెన్స్, మార్కెట్ విలువ సర్టిఫికెట్, అనుమతి ప్లాన్, భవనం పూర్తి చూపించే రెండు తాజా ఫొటోలు, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాల డ్రాయింగ్లు అవసరమని చెప్పారు. అనుమతుల్లేకుండా నిర్మించిన భవనాల విషయంలో బిల్ట్‌అప్ ఏరియా, సైట్ ప్లాన్, ఇండెమ్నిటీ బాండ్, రోడ్డు విస్తరణ సమ్మతి పత్రం, లైసెన్స్ కలిగిన



స్ట్రక్చరల్ ఇంజినీర్ ఇచ్చే నిర్మాణ స్థిరత్వ ధ్రువీకరణ పత్రం తప్పనిసరి అని తెలిపారు. ప్రభుత్వ భూముల్లోని నిర్మాణాలు, వివాదాస్పద యాజమాన్య భూములు, అర్బన్ ల్యాండ్ సీలింగ్, చెరువులు, వాగులు, కాలువలు ఆక్రమించిన భవనాలు, తీర ప్రాంత నియంత్రణ మండలి నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలకు బీపీఎస్ వర్తించదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సిటీ ప్లానర్ వై.వి. రమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా ఉంటాం

**; జిల్లా న్యాయ సేవాది అధికార సంస్థ**

**కర్నూలు నవంబర్ 14 ప్రభాతవార్త ప్రతినిధి :**



జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా జడ్జి జి. కబర్ధి సూచనల మేరకు కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి శుక్రవారం కర్నూల్ నందు చిన్న టేకుర్ గ్రామం సమీపంలో జరిగిన ఘోర బస్సు దుర్ఘటనకు గురైన బాధితులు వారి కుటుంబ సభ్యులకు మరియు బంధువులకు న్యాయ సంబంధమైన సలహాలు, ఉచిత న్యాయ సహాయము, నష్టపరిహారం మరియు ఇతర సమస్యలు పరిష్కరించడం కొరకు వారితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. బాధితులకు ఎవరికైనా న్యాయ సహాయం కావాలంటే నేరుగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను గాని లేదా టోల్ ఫ్రీ నెంబర్. 15100 కైనా ఫోన్ చేసి వారి సమస్యను తెలుపుకోవచ్చని తెలిపారు. జిల్లా న్యాయ సేవాది అధికార సంస్థ ఎల్లప్పుడు బాధితులకు అండగా ఉంటుందని తెలిపారు.

# వాహనాలు తనిఖీ..పలువురికి జరిమాన..



**కోసిగి, నవంబరు 14, ప్రభాతవార్త**
సరైన పత్రాలు లేని వాహనాలను సిఐ మంజునాథ్ నేతృత్వంలో ఎస్ఐ రమేష్‌రెడ్డి, ప్రొహిబిషన్ ఎస్ఐ ఈశ్వరయ్య పలు వాహనాలనుతనిఖీ చేసి వాహనాలకు సంబందించిన పత్రాలను పరిశీలించారు.. శుక్రవారం కోసిగి శివారులోని ఉరుకుంద రోడ్ ద్వారబందంవద్ద సిఐ మంజునాథ్ విస్తృతంగా వాహనాలను తనిఖీ చేపట్టారు.. ఈ సందర్భంగా వాహనాలను తనిఖీలో పలు వాహనదారులు శిరాస్త్రాణం లేకుండా ప్రయాణించడం, సీట్‌బెల్ట్ వాడకపోవడం, వాహనంకు సంబందించిన పత్రాలు సక్రమంగా లేకపోవడం వంటిఉల్లంఘనలు చేసిన వాహనదారులకు గుర్తించడం జరిగిందని సిఐ తెలిపారు.. వీరందరికి వారివారి వాహన స్థాయిని బట్టిజరిమానను విధించడం జరిగింది.. ఈ సందర్భంగా వాహనదారులకు రోడ్డు భద్రత చర్యలు, ట్రాఫిక్ నియమాలు, ప్రమాదాలనునివారించడానికి పాటించాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలుపై వారికి అవగాహన కల్పించారు.. ముఖ్యంగా ప్రజల భద్రత కోసమేఈలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. భవిష్యత్తులో రహదారి నియమ నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చర్యలు తీసుకుంటామని, ఎక్కువ మంది ప్రయాణికులను తరలిస్తున్న ఆటోలపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు..

# ఘనంగా..బాలల దినోత్సవం



**ఆలూరు, నవంబరు 14, ప్రభాతవార్త:**
స్తానిక బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి పాల్గొని ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మాజీ ప్రధాని స్వీర్గీయ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతు నేటి బాలులే రేపటి పౌరులని చిన్నారులందరికి బాలల దినోత్సవ వుభాకాంఓలు తెలిపారు. కూటమి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, బాలులకు చదువు నేర్పిస్తే అది వారి సంపూర్ణ వికాశానికి దోహదపడుతుందని ఆమె తెలిపారు. అనంతరం బాగా చదువుతున్న విద్యార్థులకు బహుమతుల అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**- మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం**
**- ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి**



**దేవనకొండ, నవంబరు14, ప్రభాతవార్త;**
వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని పి.కోటకొండ గ్రామంలో శు క్రవారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలలను ప్రైవేట్‌పరం చేస్తోందన్నారు. దీంతో పేదలకు ఉచిత విద్య, వైద్యం అందని పరిస్థితి నెలకొందన్నారు. అన్నివర్గాల ప్రజలు కూటమి ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ అనుంధ విభాగాల కమిటీని నియమించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కిట్టు, వైసీపీ నాయకులు హనుమంతరెడ్డి, మీనిగ కృష్ణ, లక్ష్మణస్వామి, లింగన్న, రామానాయుడు, రంగస్వామి, నారాయణ, రామచంద్ర, అంజి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్య, మధ్య తరగతి కుటుంబాలకు దూరం చేయాలనే దురుద్దేశం

**కర్నూలు అర్బన్ నవంబర్ 14 ప్రభాతవార్త**
ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా "కోటి సంతకాల సేకరణ" కార్యక్రమం 29వ వార్డు నందు పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేయడం ద్వారా పేద, మధ్య తరగతి కుటుంబాలకు వైద్య, విద్య దూరమవుతుందని అన్నారు. సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే మా నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలు ప్రారంభించారని, అయితే ప్రస్తుత సీఎం చంద్రబాబు ప్రైవేట్ పరం చేసి, తమ



నాయకులకు ముట్టజెప్పి డబ్బు దండుకోవాలనే దురుద్దేశ్యంతో వాటిని నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా చంద్రబాబు ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కొత్త పెన్షన్లు మంజూరు చేయలేదని మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. ఈనెల 12న నిర్వహించిన ప్రజా ఉద్యమం కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి విశేష స్పందన లభించింది అని వార్డులో ఇంటింటికి వెళ్లి సంతకాలు స్వీకరిస్తూ ప్రజలకు వివరిస్తూ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వైఎస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమంలో భాగస్వాములు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సుదర్శన్ రెడ్డి వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్పొరేటర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాహనాదారులు రికార్డులు కలిగి ఉండాలి -సిఐ

**తుగ్గలి, నవంబరు 14, ప్రభాతవార్త:**
వాహనాదారులు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహహనానికి సంభంధించిన అన్ని రికార్డులు కలిగి ఉండాలని పత్తికొండ రూరల్ సిఐ పులిశేఖర్ సూచించారు. శుక్రవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సిఐ విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టారు, ఈ సంధర్భంగా సిఐ మాట్లాడుతు ప్రతి ఒక్కరు రోడ్డు





భద్రత నియమాలను పాటించి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, అవగాహన రాహిత్యంతో వాహనాలను నడిపి ప్రమాదాలకు గురి అవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాదారులు తప్పని సరిగా హెల్మట్ వాడాలని, మద్యం సేవించి వాహనాలు నడుపితే కఠిన చర్యలు తప్పవన్నారు. సరైన పత్రాలు లేని వారికి జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో తుగ్గలి ఎస్సై బాల నరసింహులు, జొన్నగిరి ఎస్సై మల్లికార్జున మద్దికెర ఎస్సై విజయ్‌కుమార్ నాయక్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# చిల్డ్రన్స్ డే వేడుకలు

**: మెడికవర్ హాస్పిటల్‌లోచిన్నారులతో సందడి చేసిన వైద్యబృందం**

**కర్నూల్ హాస్పిటల్ నవంబర్ 14 ప్రభాతవార్త**
కర్నూలు మెడికవర్ హాస్పిటల్‌లో చిల్డ్రన్స్ డేను ఆనందంగా జరుపుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులకు కేరమ్స్, డ్రాయింగ్, కలర్ ఫిల్లింగ్, చెస్ వంటి కార్యక్రమాలు నిర్వహించి వారికి వినోదాన్ని పంచారు. చివరగా కేక్ కట్టింగ్ చేసి, చిన్నారులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డా. కె. సింధూరా రెడ్డి, వై. గణేష్, డా. అనుష, డా. మమత, క్లస్టర్ హెడ్ మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. పిల్లల ఆరోగ్యంతో పాటు భావోద్వేగ శ్రేయస్సుకు ప్రాధాన్యతనిస్తూ, చిన్నారులకు స్నేహపూర్వక వాతావరణం కల్పించడంలో మెడికవర్ హాస్పిటల్ ముందంజలో ఉందని వైద్యులు తెలిపారు.

